క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం మామిళ్లగూడెం: పదో తరగతి ఇంగ్లిష్ మీడియం చదువుతున్న ప్రతిభావంతులైన పేద మైనారిటీ విద్యార్థులు(బాలురు) వికారాబాద్‌లో గల హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉచిత ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నం.98665 56876ను సంప్రదించాలన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి



వైద్యురాలితో మాట్లాడుతున్న డీఎంఓ లక్ష్మీనారాయణ

కామేపల్లి: సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది దృష్టి సారించాలని డీఎంఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కరోనా వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధులపై ప్రజలను చైతన్యపర్చలన్నారు. పీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ చందన, హెచ్‌ఈఓ దూప్‌సింగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే ఏడాది జనవరి 12న చేపట్టిన చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమితి సభ్యుడు ఇటికాల రామకృష్ణ కోరారు. శనివారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణకు విద్యా సంస్థలు కేటాయించకుండా బీజేపీ ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవరిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు అప్రజస్వామ్యకమని, ప్రజాస్వామిక మనుగడకు మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, నాయకులు షేక్ నాగులమీర, కౌశిక్, రాకేశ్, ప్రతాప్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..

ఖమ్మం వైద్యవిభాగం: ఇటీవల తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడిగా గెలుపొందిన కుసుమరాజు రవికుమార్‌ను ఖమ్మం ఐఎంఏ ఆధ్వర్యాన శనివారం ఐఎంఏ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఐదేళ్ల పాటు కొనసాగనున్న స్టేట్ మెడికల్ కౌన్సిల్‌లో మొత్తం 25మంది సభ్యులు ఉండాల్సి ఉండగా.. 13మందిని ఓటింగ్ ద్వారా మిగతా 12 మందిని ప్రభుత్వం నామినేట్ చేస్తోంది. వీరంతా కలిసి చైర్మన్‌ను ఎన్నుకుంటారు. 13 మంది సభ్యుల్లో రవికుమార్ ఒకరిగా నిలవగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు కంభంపాటి నారాయణరావు, జగదీశ్‌బాబు, కోశాధికారి స్వప్న, సీనియర్ వైద్యులు యలమంచిలి రవీంద్రనాథ్, బొల్లికొండ శ్రీనివాసరావు, రెహానాబేగం, నాగమణి, కూరపాటి ప్రదీప్‌కుమార్, తేజావత్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి

తిరుమలాయపాలెం: మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మచ్చ రామారావు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి భార్య రాజేశ్వరి, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు శ్రీనివాసరావు ఉన్నారు. రామారావు మృతికి జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ చావా శివరామకృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు తదితరులు నివాళులర్పించారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఖమ్మంరూరల్/రఘునాథపాలెం: ఖమ్మంరూరల్ మండలం తనగంపాడు, రఘునాథపలెం మండలం చింతగుర్తికి చెందిన పలువురు పలు పార్టీల నుంచి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సమక్షంలో తనగంపాడు, చింతగుర్తిలో ఎంపీటీసీ మాలోత్‌లక్ష్మి, మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావుల సమక్షంలో నాగరాజు, శేషయ్య, ఉపేందర్, సురేష్, బసవయ్య, తేజ, చక్రవర్తిను, కార్తీకు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె.వెంకటరెడ్డి, బోడా వెంకన్న, ములకలపల్లి ఉపేందర్, చల్లా సంజీవరావు, వేణు, హనుమంతరావు, రామయ్య, ఉపేందర్, టి.విజయ్, నాగరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్.. కోలాహలం



సండే స్పెషల్

క్రిస్మస్.. క్రైస్తవులకు ఘనమైన పండుగ. ప్రతి ఏటా డిసెంబర్ 25వ తేదీన ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని నెల రోజుల పాటు సంప్రదాయ పద్ధతుల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారం. సంబరంగా జరుపుకునే ఈ క్రిస్మస్ వేడుకలలో క్రైస్తవ సోదర, సోదరీమణులు అలంకరణలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. దీంతో క్రైస్తవుల అభిరుచులకు అనుగుణంగా మార్కెట్‌లో క్రిస్మస్ అలంకరణల సామగ్రి విక్రయాలు జోరందుకున్నాయి. కాగా, ఇప్పటికే చర్చిలకు రంగులు అద్ది విద్యుత్ కాంతులతో కళకళలాడుతుండగా.. ఇళ్లను అలంకరించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈనేపథ్యాన మార్కెట్‌లో క్రిస్మస్ కోలాహలం నెలకొంది. – ఖమ్మంగాంధీచౌక్

అలంకరణకు క్రిస్మస్ ప్రసిద్ధి

- నాణ్యత, సైజ్ ఆధారంగా ధరలు
- మార్కెట్‌లో జోరందుకున్న సామగ్రి విక్రయాలు
- ముస్తాబైన చర్చిలు, ఇళ్లు
- పేదలకు క్రిస్మస్ కానుకగా దుస్తులు, వస్తువులు పంపిణీ చేస్తున్న వైనం



కమాన్ బజార్‌లో విక్రయిస్తున్న క్రిస్మస్ అలంకరణలు



క్రిస్మస్ ట్రీలు



ఏసుక్రీస్తు జనన నమూనాలు



శాంటాక్లాజ్

అలంకరణల సందడి..

క్రిస్మస్ పండుగకు ముందు నెల రోజుల పాటు సాగే సెమీ క్రిస్మస్ వేడుకలకు వినియోగించే అలంకరణలు మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. ఇళ్లు, చర్చిలు అలంకరించడానికి వినియోగించే వస్తువుల విక్రయాలు ఊపందుకోవడంతో మార్కెట్లన్నీ బిజీబిజీ అయ్యాయి. పూర్వం నుంచి ఉన్న వెదురు బుట్టలు, రంగుల కాగితాలతో విద్యుత్ కాంతులతో ఒక పెద్ద నక్షత్రాన్ని తయారు చేసి ఇంటిపై వేలాడదీసే సంప్రదాయాన్ని కొందరు పాటిస్తుండగా.. మరికొందరు ప్లాస్టిక్‌తో తయారు చేసి, వాటిలో విద్యుత్ బల్బులను ఏర్పాటు చేసే నక్షత్రాలను వేలాడదీస్తున్నారు. దీంతో నక్షత్రాలు, క్రిస్మస్ ట్రీలకు మార్కెట్‌లో గిరాకీ ఉంది. నక్షత్రం సైజు, నాణ్యతల ఆధారంగా రూ. 100 నుంచి మొదలై ఎల్‌ఈడీ బల్బులతో ఉన్న వాటికి రూ.300ల నుంచి రూ. 500ల వరకు విక్రయిస్తున్నారు. అలాగే విద్యుత్ కాంతులతో ఉన్న క్రిస్మస్ ట్రీల ధర రూ. 500ల వరకు ఉండగా, సాధారణ వాటికి రూ. 50 నుంచి రూ. 250ల వరకు విక్రయిస్తున్నారు. ఇక బహుమతులు, చాక్లెట్లు, గంటలు, గాజు గోళాలు వంటి వాటిని కొలుగోలు చేస్తుండగా.. పిల్లల కోసం ఉపయోగించే శాంటా క్లాజాల ధర రూ. 220లు మొదలు మార్కెట్‌లో లభిస్తున్నాయి.

బహుమతులుగా దుస్తులు, వస్తువులు..

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కొందరు క్రైస్తవులు బహుమతులుగా పేదలకు దుస్తులు, పలు రకాల వస్తువులను అందిస్తుంటారు. ఇప్పటికే కొందరు క్రిస్టియన్లు బహుమతులు, దుస్తులు కొనుగోలు చేసి పేదలుండే ప్రాంతాలకు వెళ్లి అందజేస్తుండగా.. మరికొందరు వృద్ధాశ్రమాలు, వికలాంగులు, అనాథలు ఉండే ఆశ్రమాల్లో వీటిని పంపిణీ చేస్తున్నారు. ఈనేపథ్యాన క్రిస్మస్ పండుగతో పాటు తమ పెద్దల గుర్తుగా కూడా దుస్తులను పంపిణీ చేస్తున్నారు. వీటితో పాటు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కొత్త బట్టలు కూడా కొనుగోలు చేస్తుండడంతో మార్కెట్‌లో పండుగ కోలాహలం నెలకొంది.

అలంకరణకు ప్రాధాన్యం..



క్రిస్మస్ పండుగకు ఇంటిని శోభాయమానంగా అలంకరించుకోవడం ఆనవాయితీ. విద్యుత్ కాంతులతో ఉన్న నక్షత్రాన్ని ఇంటిపై వేలాడదీయటంతో పాటు ఇంట్లో క్రీస్తు జననం నమూనాలు, క్రిస్మస్ ట్రీను ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే అలంకరణల వస్తువులను కొనుగోలు చేశాం. పిల్లలకు ఇష్టమైన బహుమతులు కూడా కొంటున్నాం.

– మామిడి ఆరోగ్య రాజ్, నాయుడుపేట

ఏర్పాట్లు చేసుకుంటున్నాం..



ఆనందాలను పంచే క్రిస్మస్‌కు అంతా సిద్ధమవుతున్నాం. ముందుగా అలంకరణ వస్తువులను కొనుగోలు చేస్తున్నాం. ఇప్పటికే స్టార్, విద్యుత్ అలంకరణల వస్తువులతో ఇంటిని అలంకరించాం. పిల్లలకు ఇష్టమైన బహుమతులు, కొత్త బట్టలు కొనుగోలు చేసే పనిలో ఉన్నాం. పండుగను సంబరంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

– ఇర్రి రాహేల్, శ్రీనివాసనగర్, ఖమ్మం

సంబరాలకు సిద్ధం..



ఇప్పటికే సెమీ క్రిస్మస్ వేడుకలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విద్యుత్ దీపాలతో ఉన్న నక్షత్రాన్ని ఇంటిపై వేలాడదీశాం. ఇంటిని విద్యుత్ బల్బుల సీరీస్‌తో అలంకరించేందుకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేస్తున్నాం. పిల్లలకు ఇష్టమైన వస్తువులు, బట్టలు కొంటున్నాం. ఇంటిల్లిపాది కొత్త బట్టలు కొనుగోలు చేస్తాం.

– కె.చంద్రశేఖర్, ఖానాపురం, ఖమ్మం

మంత్రి పొంగులేటిని కలిసిన టీపీజేఎల్‌ఏ నాయకులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్(టీపీజేఎల్‌ఏ) నాయకులు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ పలు సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తికొండ శ్రీనివాస్, ప్రభుకుమార్, బోయల వెంకట్, మల్లేశ్, శ్రీనివాస్‌గౌడ్, కొనూరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

నేలకొండపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ కె.జమలారెడ్డి సూచించారు. మండలంలోని మంగాపురంతండాలో శనివారం సంకల్పయాత్ర కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎల్‌ఈడీ తెరపై అర్థమయ్యేలా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని అర్హులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామంలో విద్యార్థులకు అక్షరాభ్యసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సుధాకర్, ఉప సర్పంచ్ ధర్మా, ఏఎన్‌ఎం ఉమ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని పలు ప్రైవేట్ పాఠశాలలు, సంఘాల ఆధ్వర్యాన శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును స్మరిస్తూ పాటలు పాడి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ వేడుకలకు అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొని తెలంగాణ ప్రభుత్వం అందించిన క్రిస్మస్ కానుకలు(దుస్తులు) పేదలకు పంచారు. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భిక్షాటన చేసే వృద్ధులు, వికలాంగులకు భోజనంతో పాటు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



రఘునాథపాలెం: వెగ్గళం ఇమ్మాన్యుయేల్ ఆధ్వర్యాన విందు కార్యక్రమం



పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో..



ఖమ్మం మామిళ్లగూడెం: కరుణగిరి పుణ్యక్షేత్రంలో బాలు ట్రస్ట్ ఆధ్వర్యాన పండ్లు, రొట్టెలు పంపిణీ



కామేపల్లి: ఓ ఫంక్షన్ హాల్‌లో కేక్ కట్ చేస్తున్న తహసీల్దార్ సుధాకర్

జీవితంలో ఒక్కసారైనా ఉమ్రా యాత్ర చేయాలి



యాత్రికులకు అవగాహన కల్పిస్తున్న జవ్వాద్ అహ్మద్

ఖమ్మం మామిళ్లగూడెం: మానవ జీవితంలో ఒక్కసారైన ఉమ్రా యాత్ర చేసి తమ జన్మకు సార్థకత చేసుకోవాలని తవ్వాఫ్ అండ్ టూర్ ట్రావెల్స్ హజ్ అండ్ ఉమ్రా సర్వీసెస్ సంస్థ అధినేత హఫీజ్ ఎండీ.జవ్వాద్ అహ్మద్ అన్నారు. శనివారం ఖమ్మంలోని కార్యాలయంలో ఉమ్రా వెళ్లే యాత్రికులకు అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కుట్టులేని దుస్తులు ఏహ్రామ్‌ను ధరించి ఉమ్రా సందర్శన చేయాలని కోరారు. ఈ సందర్భంగా యాత్రికులకు ఉచిత ట్రావెల్ బ్యాగులు, షోల్డర్ బ్యాగులు, కుట్టులేని వస్త్రాలు అందజేశారు. ముఫ్తీ ఆసిఫ్ అలీ ఖాస్మి, మౌలానా సల్మాన్ ఖాస్మి ఉమ్రా యాత్ర ప్రయాణం సుఖవంతంగా జరగాలని ప్రార్థన చేశారు.

అన్నదాతలకు అండగా నిలవాలి

ఖమ్మంవన్‌టౌన్: అన్నదాతలకు అండగా సమాజం ముందుకురావాలని కాంగ్రెస్ నాయకుడు నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరికీ అన్నం పెట్టే రైతన్నలకు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం కేంద్రంపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సాధు రమేశ్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మిక్కిలినేని మంజుల, రావూరి కరుణ, మందడపు లక్ష్మి, కొంగర జ్యోతిర్మయి, చావా నారాయణరావు, రావూరి సైదుబాబు, మానుకొండ రాధాకిశోర్, ఖాదర్‌బాబా, చోటేబాబా, మందడపు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి

మహా విష్ణువు గరుడ వాహనధారుడై మూడు కోట్ల దేవతలతో భూలోకంలో ఇచ్చే ఉత్తర ద్వార దర్శనం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు వైష్ణవాలయాల్లో అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు, ప్రజాప్రతినిధులు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తజన కోటి హారతుల నడుమ వేడుకలు కోలాహలంగా జరిగాయి. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: రంగనాయకుల గుట్టపై స్వామి వారి దర్శనం



ఖమ్మంగాంధీచౌక్: కమాన్‌బజార్ ఆలయంలో స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు



కూసుమంచి: జీళ్లచెరువు శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల పూజలు



నేలకొండపల్లి: శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి పల్లకీ మోస్తున్న భక్తులు



తిరుమలాయపాలెం: పాతర్లపాడులోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో..



ఖమ్మంవన్‌టౌన్: మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో.. కార్పొరేటర్లు, నాయకులు



రఘునాథపాలెం: కోయలచలకలోని ఆలయంలో ఉత్తర ద్వార దర్శన పూజలు



ఖమ్మంఅర్బన్: టేకులపల్లిలోని శ్రీవేంకటేశ్వర గోశాలలో భక్తుల పూజలు

'న్యూ ఇరా' విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: నేషనల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యాన జాతీయ స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటారని న్యూఇరా పాఠశాల చైర్మన్ ఐ.వీ.రమణారావు, డైరెక్టర్ పి.భూమేశ్వరరావులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ డి.స్నేహిత జాతీయ స్థాయిలో 3వ స్థానంలో నిలవగా.. బెస్ట్ పెర్ఫామెన్స్ కేటగిరిలో మహేశ్ దొర, అశ్రిత, మనోజ్‌కుమార్, కేదార్ భరద్వాజ్, భట్టా లక్ష్మి, శైలజ, వర్ణికా రెడ్డి, జ్ఞానేశ్వరి, హన్సికా చౌదరి ప్రతిభ కనబర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలనా దినోత్సవం

కూసుమంచి: కూసుమంచిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారంనిర్వహించినస్వయం పాలనా దినోత్సవంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. కలెక్టర్, డీఈఓలుగా విద్యార్థులు వ్యవహరించగా.. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యతలు తెలిసేలా ఈ స్వయం పాలనా దోహదపడుతుందని పాఠశాల హెచ్‌ఎం వీరస్వామి తెలిపారు.

'డేర్'లో ముగిసిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

ఖమ్మంరూరల్: మండలంలోని కొత్తూరులో గల డేర్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ శనివారం ముగిశాయి. హిందుస్థాన్ కోకో కోలా బేవరేజేస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన గ్రీన్ ఫీల్డ్ న్యూ ప్లాంట్‌లో ఉద్యోగాల కలనకు నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో వివిధ ప్రాంతాల నుంచి 21 మంది హాజరవ్వగా ఐదుగురు ఉద్యోగులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి ప్రశాంతి, కళాశాల చైర్మన్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ.. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.3.50 లక్షల వేతనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రంజిత్, కొమరేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల ఖమ్మం డివిజన్ కమిటీ ఎన్నిక



ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు జాఫర్ మతిన్

ఖమ్మం సహకారనగర్: బల్లేపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో శనివారం ఖమ్మం డివిజన్ ఎన్నికలు జరిగినట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన కేసా వీరన్న, అజారుద్దీన్, జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, ట్రెజరర్ నాసరయ్యలు తెలిపారు. ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా ఆక్స్‌ఫర్డ్ స్కూల్ కరస్పాండెంట్ జాఫర్ మతిన్, ప్రధాన కార్యదర్శిగా విన్‌ఫీల్డ్ కరస్పాండెంట్ పి.శ్రీకాంత్, ట్రెజరర్‌గా నలందా స్కూల్ కరస్పాండెంట్ కె.సూరిబాబులు ఎన్నికయ్యారన్నారు. నూతన కమిటీని పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, కరస్పాండెంట్లు అప్పారావు, రమణారావు, రవిమారుత్, శశిధర్, శ్రీధర్‌రావు, రామచందర్‌రావు, త్రివేణి వై.వి.అశోక్‌రెడ్డి, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, వీరారెడ్డి, డిగ్రీ కళాశాలల నాయకులు నవీన్, ప్రభాకర్‌రెడ్డి, ఏపీజేఎంఏ జిల్లాఅధ్యక్షుడు చల్లా శేషగిరి, న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్‌లు అభినందించారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు తండా గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసన్నకుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేశ్‌నాయక్ శనివారం మండల తహసీల్దార్ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ప్రధాన సమస్యలను తన దృష్టికి ఎన్నిసార్లు తీసుకొచ్చిన పరిష్కరించలేదని, ఎన్నికల్లో అదనంగా బీఎల్‌ఓగా బాధ్యతలు ఇచ్చినా దాన్ని సక్రమంగా నిర్వర్తించలేదని, గ్రామంలో నూతన ఓటర్ల అప్లికేషన్లు స్వీకరించడంలో,ఓటర్లను చైతన్య పరచడంలో విఫలమవుతున్నారన్నారు. తక్షణమే పంచాయతీ కార్యదర్శికి ఇచ్చిన బీఎల్‌ఓ బాధ్యతలు తొలగించాలని వినతి పత్రంలో కోరారు.

పీవీ సేవలు చిరస్మరణీయం

దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. శనివారం పీవీ వర్ధంతిని పురస్కరించుకొని పలు రాజకీయ పార్టీ నాయకులు, ప్రైవేట్ సంఘాల ఆధ్వర్యాన ఆయా కార్యాలయాల్లో పీవీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడి భారతరత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఖమ్మంగాంధీచౌక్: ఆర్‌అండ్ బీ గెస్ట్‌హౌస్ వద్ద సమైక్య బ్రాహ్మణ సంఘ ప్రతినిధుల నివాళి